అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
శుక్రవారం 13, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :264 | పేజీలు :04

పుష్పకు జైలు.. బెయిలు

- అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్..
- నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ రద్దు
- సంధ్య థియేటర్ ఘటనలో భారీ ఊరట
- చెంచల్‌గూడ జైలు నుంచి మరికాసేపట్లో రిలీజ్

4

పకడ్బందీగా గ్రూప్-2

- 15, 16 తేదీల్లో పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

03

రియల్ గ్రోత్!

'గ్రేటర్'లో పుంజుకుంటున్న స్థిరాస్తి వ్యాపారం

- రాష్ట్ర సర్కారు పక్కా ప్రణాళికతో నగర ప్రగతి..
- నిధుల వరదతో సీన్ చేంజ్

02

రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత దినాదినాభివృద్ధి చెందుతున్న గ్రేటర్ వరంగల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రమంగా పుంజుకుంటోంది. రాష్ట్ర సర్కారు పక్కా ప్రణాళికలతో ఓరుగల్లును అద్భుతంగా తీర్చిదిద్దుతుండటంతో ఏడాదికాలంగా స్తబ్ధుగా సాగిన బిజినెస్ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోంది. వరంగల్‌ను రెండో రాజధాని చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులు మంజూరు చేయడంతో అందరిచూపు ఇప్పుడు ఓరుగల్లుపై పడింది. మామునూరు ఎయిర్ పోర్టు, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్డు, మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం, గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం వేగంగా పూర్తవుతుండటం.. కొత్తగా ఎక్స్‌ప్రెస్ వేకు శ్రీకారం చుడుతుండటంతో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపిరి పోసినట్లయింది. ఎడ్యుకేషనల్, హెల్త్, టెంపుల్స్, టూరిజం హబ్‌గా అవతరించడంతోపాటు ఫ్యూచర్ సిటీగా డవలప్ అవుతోంది. దీంతో క్రయవిక్రయాలు జరుపుకుందాం అనుకునే వారితో పాటు రియల్ వ్యాపారుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ఈ పరిణామాలు అన్నింటినీ అనుకూలంగా మల్చుకుంటూ ఆదాయం సమకూర్చుకునేందుకు కాకతీయ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఓసిటీలో ఓపెన్ ప్లాట్లను ఈనెల 15న వేలం వేసేందుకు రెడీ అయింది. 200, 300 గజాలున్న 50 రెసిడెన్షియల్ ప్లాట్ల వేలం ద్వారా రూ.50 కోట్ల నుంచి 70 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- పట్టణాలుగా శివారు గ్రామాలు
- ఔటర్, ఇన్నర్ రింగు రోడ్లతో బూమ్
- మామునూరు ఎయిర్‌పోర్ట్‌తో మరింత ఊపు
- ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్, హాస్పిటల్స్, టెంపుల్స్, టూరిజం అనుకూల అంశాలు
- రియల్ గ్రోత్‌ను అనుకూలంగా మలుచుకునే పనిలో కుడా..
- ఈనెల 15న ఓసిటీలో 50 ప్లాట్ల వేలం..
- రూ. 50 కోట్ల నుంచి 70 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా

ఇంటి పెరట్లో గంజాయి సాగు

- యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీలు
- నిందితుడిపై కేసు ..

04

పాలకమండలి ప్రమాణ స్వీకారం

కురవి వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ గా కొర్ను రవీందర్ రెడ్డి బాధ్యతలు..

04

అక్షర దర్బార్ ఎఫెక్ట్

తూకం ఆమ్‌దాన్‌పై ఆరా!

- రంగంలోకి ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు
- ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద తూకం ఆముదాన్ పై సమాచార సేకరణ
- మిగులుతున్న బియ్యం ఆదాయంలో వాటాలపై ఆసక్తికర చర్చ
- పీడీఎస్ రైస్ సరఫరా తీరును తెలుసుకున్న ఉన్నతాధికారులు

02

రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ అందజేతపై 'అక్షరదర్బార్' కథనం కలకలం

వరంగల్ ఏనుమాములలోని పౌర సరఫరాల సంస్థ మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము వద్ద తూకం ఆమ్ దాన్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. చౌక దుకాణాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ ను డీలర్లకు తూకం వేయకుండా ఇస్తుండటం ద్వారా నెలనెలా పౌరసరఫరాల సంస్థ అధికారులు ఎన్ని క్వింటాళ్ల బియ్యం నొక్కేస్తున్నారు?, తద్వారా పొందుతున్న అక్రమార్జన ఎంత? అనే వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. వరంగల్ జిల్లాలో ఏనుమాములలోని సివిల్ సప్లై గోదాము వద్ద జరుగుతున్న అక్రమాలపై 'అక్షరదర్బార్' పత్రికలో గురువారం 'ప్రతి నెల రూ. 4లక్షలు!' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం పౌరసరఫరాల సంస్థలో కలకలం రేపింది. ప్రధానంగా అక్రమార్కుల్లో కలవరం సృష్టించింది. జిల్లా కలెక్టర్ సత్య శారద కూడా జిల్లాలో పీడీఎస్ రైస్ సరఫరా తీరుపై శుక్రవారం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

—అక్షరదర్బార్, వరంగల్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- రాష్ట్ర సర్కారు పక్కా ప్రణాళికతో నగర ప్రగతి..
- నిధుల వరదతో సీన్ చేంజ్
- పట్టణాలుగా శివారు గ్రామాలు
- ఔటర్, ఇన్నర్ రింగు రోడ్లతో బూమ్
- మామునూరు ఎయిర్‌పోర్ట్‌తో మరింత ఊపు
- ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్, హాస్పిటల్స్, టెంపుల్స్, టూరిజం అనుకూల అంశాలు
- రియల్ గ్రోత్‌ను అనుకూలంగా మలుచుకునే పనిలో కుడా..
- ఈనెల 15న ఓసిటీలో 50 ప్లాట్ల వేలం..
- రూ. 50 కోట్ల మంచి రూ.70 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా

రియల్ గ్రోత్!

'గ్రేటర్'లో పుంజుకుంటున్న స్థిరాస్తి వ్యాపారం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత దినాదినాభివృద్ధి చెందుతున్న గ్రేటర్ వరంగల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రమంగా పుంజుకుంటోంది. రాష్ట్ర సర్కారు పక్కా ప్రణాళికలతో ఓరుగల్లును అద్భుతంగా తీర్చిదిద్దుతుండటంతో ఏడాదికాలంగా స్తబ్ధుగా సాగిన బిజినెస్ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోంది. వరంగల్‌ను రెండో రాజధాని చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులు మంజూరు చేయడంతో అందరిచూపు ఇప్పుడు ఓరుగల్లుపై పడింది. మామునూరు ఎయిర్ పోర్టు, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్డు, మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం, గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం వేగంగా పూర్తవుతుండటంతోపాటు కొత్తగా ఎక్స్‌ప్రెస్ వేకు శ్రీకారం చుడుతుండటంతో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపిరి పోసినట్లయింది. ఎడ్యుకేషనల్, హెల్త్, టెంపుల్స్, టూరిజం హబ్‌గా అవతరించడంతోపాటు ఫ్యూచర్ సిటీగా డవలప్ అవుతుండటంతో భూములకు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. దీంతో క్రయవిక్రయాలు జరుపుకుందాం అనుకునే వారితోపాటు రియల్ వ్యాపారుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ఈ పరిణామాలు అన్నింటినీ అనుకూలంగా మల్చుకుంటూ ఆదాయం సమకూర్చుకునేందుకు కాకతీయ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఓసిటీలో ఓపెన్ ప్లాట్లను ఈనెల 15న వేలం వేసేందుకు రెడీ అయింది. 200, 300 గజాలున్న 50 రెసిడెన్షియల్ ప్లాట్ల వేలం ద్వారా రూ. 50 కోట్ల మంచి 70 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఎకరాకు ఎంతంటే ?

మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు శ్రీకారం చుట్టి భూసేకరణకు నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేసింది. రింగ్‌రోడ్ పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసింది. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు వివిధ అభివృద్ధి పనులకు మొత్తంగా సుమారు రూ. 6 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించింది. జీవోలు కూడా రిలీజ్ చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీతో పాటు వ్యాగన్ తయారీ వర్క్ షాప్ ఏర్పాటు కానుంది. వాటి అనుబంధ రంగాలకు సంబంధించిన ఇండస్ట్రీలు కూడా తరలి రానున్నాయి. ఇవన్నీ ప్రాజెక్టులతో వరంగల్ త్వరలోనే ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చెందనుంది. దీంతో నగరం చుట్టుపక్కల దాదాపు 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో మళ్లీ భూముల ధరలు పెరుగుతున్నాయి. గతంలో ఎన్‌హెచ్ 163 బైపాస్ సమీపంలో ఎకరాకు నాలుగైదు కోట్ల వరకు ఉండగా ఇప్పుడు ఆ రేటు ఇంకాస్త పెరిగింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూములు, ప్లాట్ల ధరలకు రెక్కలొచ్చాయి. నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టులతో రియల్ ఎస్టేట్ రంగానికి కలిసిరానుండటంతో ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ వ్యాపారం మళ్ళీ పుంజుకుంటోంది.

15న ఓసిటీలో 50 ప్లాట్ల వేలం..

కొత్తగా నిర్మితమవుతున్న వరంగల్ సమీకృత కలెక్టర్ కార్యాలయం, రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ సిటీలో కాకతీయ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) అభివృద్ధి చేసిన 117 ఎకరాల్లోని ఓపెన్ ప్లాట్లను ఈనెల 15న వేలం వేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 200 గజాలు, 300 గజాలున్న 50 రెసిడెన్షియల్ ప్లాట్ల వేలం ద్వారా రూ. 50 కోట్ల మంచి 70 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 5న వేలానికి సంబంధించిన ప్లాట్లు వివరాలతో కూడిన బ్రోచర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. కుడా కార్యాలయంలో 100 రూపాయలు చెల్లించి బ్రోచర్ని పొందే కొనుగోదారులు ఓసిటీలో జరిగే వేలంలో పాల్గొనేందుకు కూడా వైస్ చైర్మన్ పేరున రూ. 25 వేల డీడీ తీశారు. గజానికి రూ. 30 వేల ధరను అధికారులు నిర్ణయించారు. అందుకు రెట్టింపు, మూడింతల విక్రయం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మళ్ళీ నగరంలో రియల్ భూం పెరిగే అవకాశం ఉండడంతో శివారులోని మరికొన్ని కొత్త లేవట్లను అభివృద్ధి చేసేందుకు కుడా సిద్ధమవుతోంది.

13వ సారి ..

ఓసిటీని మొత్తం 117 ఎకరాల్లో కుడా అధికారులు అభివృద్ధి చేశారు. ఆధునిక ఇంటిగ్రేటెడ్ ఎకో ఫ్రెండ్లీ టౌన్‌షిప్, 150, 80, 50, 40 ఫీట్ల విశాలమైన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ సిస్టంను అందుబాటులోకి తీసుకురావడంతో ఇక్కడ ప్లాట్లకు డిమాండ్ ఏర్పడింది. చివరి సారిగా 2023 జూన్ 25న జరిగిన 12వ విడత వేలంలో రెసిడెన్షియల్ ప్లాట్లలో గజానికి రూ. 85,500 అత్యధిక ధర పలికింది. కుడా అధికారులు 42 ప్లాట్లకు వేలం నిర్వహించగా 40 ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇప్పుడు కూడా అదే తరహాలో పోటీ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఓసిటీ తర్వాత మడిపల్లిలో మాసిటీ పేరుతో రెండో వెంచర్ అభివృద్ధి చేశారు. అక్కడ తొలి విడత వేలంలో 50 ప్లాట్లు అమ్మకానికి వేలంపెట్టారు. వీటిలో 42 ప్లాట్లను విక్రయించారు. మాసిటీలో ప్లాట్ల వేలానికి వచ్చిన స్పందన చూసి ఉనికిచర్ల ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో యునిసిటీ పేర మూడో వెంచర్ అభివృద్ధి చేయడంతో అక్కడ గతేడాది 50 ప్లాట్లను వేలం వేయగా అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.

- రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ అందజేతపై 'అక్షరదర్బార్' కథనం కలకలం
- రంగంలోకి ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు
- ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద తూకం ఆముదాన్ పై సమాచార సేకరణ
- మిగులుతున్న బియ్యం ఆదాయంలో వాటాలపై ఆసక్తికర చర్చ
- పీడీఎస్ రైస్ సరఫరా తీరును తెలుసుకున్న ఉన్నతాధికారులు

తూకం ఆమ్‌దాన్‌పై అరా!

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ ఏనుమాములలోని పౌర సరఫరాల సంస్థ మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము వద్ద తూకం ఆమ్ దాన్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. చౌక దుకాణాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ ను డీలర్లకు తూకం వేయకుండా ఇస్తుండటం ద్వారా నెలనెలా పౌరసరఫరాల సంస్థ అధికారులు ఎన్ని క్వింటాళ్ల బియ్యం నొక్కేస్తున్నారు?, తద్వారా పొందుతున్న అక్రమార్జన ఎంత? అనే వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. వరంగల్ జిల్లాలో ఏనుమాములలోని సివిల్ సప్లై గోదాము వద్ద చౌక దుకాణాల డీలర్లకు తూకం వేయడం ద్వారా కాకుండా పీడీఎస్ రైస్ ను బ్యాగు లెక్కన అందజేస్తూ క్వింటాల్ కు

పౌర సరఫరాలశాఖలో కొందరు అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చీడ పురుగుల్లా మారుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. తమ సిబ్బందితో కలిసి అందినకాడికి దండుకుంటున్నారు. పర్సంటేజీల లెక్కన పంచుకుంటున్నారు. ముఖ్యంగా మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాంల వద్ద అక్రమ దందాకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. అలాంటి అవినీతి బాగోతం వరంగల్ జిల్లాలోని ఏనుమాముల గోడౌన్‌లో వెలుగుచూసింది. ఇక్కడి ఎంఎల్ఎస్ పాయింట్ కరప్షన్‌కు కేరాఫ్‌గా మారిపోయింది. గోదాంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి తమ గోదాం పరిధిలో రేషన్ డీలర్లకు ఇచ్చే పీడీఎస్ నుంచి క్వింటాల్‌కు సుమారు రెండు కిలోల పైచిలుకు వరకు కోతపెడుతున్నట్లు తెలిసింది. తూకం వేయకుండానే రేషన్ డీలర్ నుంచి బియ్యం నొక్కేస్తూ మార్కెట్‌కు తరలించి క్యాష్ చేసుకుంటున్నారు. అంతేకాక సన్న బియ్యానికి క్వింటాల్‌కు రూ. 400 చొప్పున రేషన్ డీలర్ నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రశ్నిస్తే తాము ఎక్కడ దొరికిపోతామో అని, వేధింపులు ఉంటాయని భావించిన డీలర్లు సైలెంట్‌గా సరుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఇలా అక్రమార్జన ద్వారా ఈ ఒక్క గోడౌన్ నుంచే నెలకు సుమారు రూ. 4 లక్షలు... ఏడాదికి కోట్లల్లో ఆర్జిస్తున్నట్లు సమాచారం. గోడౌన్ లో పనిచేసే సిబ్బంది మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఈ దాందాలో వాటాలు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది.
– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ప్రతి నెల రూ.4 లక్షలు!

ఏనుమాముల ఎంఎల్ఎస్ పాయింట్ తూకం ఆమ్‌దాన్ !

అక్షర దర్బార్ 12 Dec 2024 - Page 1 https://www.aksharadarbar.com/epaper/clip/8538

సుమారు రెండు కిలోలకు పైగా కొట్టేస్తున్న బియ్యాన్ని మార్కెట్ కు తరలించి నెల నెల రూ.4 లక్షలు అక్రమంగా గడిస్తున్న తీరుపై 'అక్షరదర్బార్' పత్రికలో గురువారం 'ప్రతి నెల రూ. 4లక్షలు!' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం పౌరసరఫరాల సంస్థలో కలకలం రేపింది. ప్రధానంగా అక్రమార్కుల్లో కలవరం సృష్టించింది. పౌరసరఫరాల శాఖలోని ఉన్నతాధికారులు కూడా ఏనుమాముల సివిల్ సప్లై గోడౌన్ వద్ద రేషన్ డీలర్లకు తూకం వేయకుండా పీడీఎస్ రైస్ ను అందజేస్తుండటంపై ఆరా తీసినట్లు తెలిసింది. బ్యాగు లెక్కన పీడీఎస్ రైస్ ను అందజేస్తూ తూకం వేసి ఇచ్చినట్లు ఈ గోడౌన్ వద్ద రేషన్ డీలర్ల నుంచి సంతకాలను సేకరిస్తున్నట్లు కొందరు ఉన్నతాధికారులకు వివరించారనీ తెలిసింది. జిల్లా కలెక్టర్ సత్య శారద కూడా జిల్లాలో పీడీఎస్ రైస్ సరఫరా తీరుపై శుక్రవారం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

ఎవరి వాటా ఎంత?

వరంగల్ జిల్లాలో గల 509 చౌక దుకాణాలకు పౌరసరఫరాల సంస్థకు చెందిన మూడు ఎంఎల్ఎస్ పాయింట్లు నుంచి పీడీఎస్ రైస్ ప్రతినెల సరఫరా అవుతుంది. ఏనుమాములతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట గోదాముల ద్వారా ప్రతినెల దాదాపు 4100 టన్నుల రైస్ ను కేటాయిస్తుంది ప్రభుత్వం. ఒక్క ఏనుమాముల గోదాము ద్వారే నెల నెల దాదాపు 1900 టన్నుల పీడీఎస్ రైస్ ను చౌక దుకాణాలకు కోసం కేటాయిస్తుంది. అయితే ఈ బియ్యాన్ని చౌక దుకాణాలకు సరఫరా చేయడంలో జరుగుతున్న అక్రమ దందాపై తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీయటం మొదలుపెట్టినట్లు తెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్టేజ్ వన్ గోదాము నుంచి ఏనుమాముల వంటి గోదాంకు చేరుతున్న పీడీఎస్ రైసును అధికారులు తూకం వేసి రేషన్ డీలర్లకు అందజేయాల్సి ఉంది. అయితే రేషన్ డీలర్ల బలహీనతను ఆసరాగా చేసుకుని ఏనుమాముల వంటి గోదాముల వద్ద అధికారులు తూకం వేయకుండానే ప్రతినెల బ్యాగు లెక్కన బియ్యం అందజేస్తున్నారని, ఒక్కో బ్యాగులో 50 కిలోల బియ్యం ఉన్నట్లు లెక్క వేస్తున్నారని, అయితే ఆ బ్యాగులో 49 కిలోల లోపు రైస్ మాత్రమే ఉంటున్నట్లు సమాచారం. తూకంతో స్టేజ్ –టు లోని గోదాముకు చేరుతున్న బియ్యాన్ని రేషన్ డీలర్లకు తూకం వేయకుండా బ్యాగు లెక్కన అందజేస్తుంటం ద్వారా ఏనుమాముల గోదాము వద్ద బ్యాగుకు రెండు కిలోల చొప్పున ప్రతినెల 1900 టన్నుల పీడీఎస్ రైస్ లో 380 క్వింటాళ్లకు పైగా రైసును మిగులుచుకొని మార్కెట్ కు తరలిస్తుండటం ద్వారా రూ.4 లక్షలకు పైగా అక్రమ ఆదాయం ఆర్జిస్తున్నది నిజమేనని నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. వరంగల్ జిల్లాలో ఏనుమామలతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట ఎంఎల్ఎస్ గోదాముల వద్ద కూడా ఇలాగే జరుగుతుందా? అనే కోణంలో కూడా నిఘా విభాగాల అధికారులు సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. తూకం వేయడం ద్వారా కాకుండా బ్యాగు లెక్కన రేషన్ డీలర్లకు రైసు ఇస్తుండటం ద్వారా మిగులుతున్న బియ్యం ఆదాయంలో ఎవరి వాటా ఎంత? అనేది కూడా వారు తమ నెట్వర్క్ ద్వారా సేకరిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పౌర సరఫరాల సంస్థ, రేషన్ డీలర్లలో ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరుగుతుంది.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గణపురం మండలాలతో పాటు భూపాలపల్లి పట్టణంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ శనివారము పర్యటించనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, వంద పడకల ఆసుపత్రిలో రివ్యూ, అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్) కు మంత్రులు వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మంత్రులిద్దరి షెడ్యూల్ ను మీడియాకు వివరించారు.

- శనివారం ఉదయం 11 గంటలకు మంత్రులిద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక చాపర్ లో బయలుదేరుతారు.
- ఉదయం 11 గంటల 40 నిమిషాలకు రేగొండ మండలం రామన్నగూడెం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి, అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు భాగిర్థిపేట ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్దారం – కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ అదేవిధంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు
- మధ్యాహ్నం 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- మధ్యాహ్నం 12:30 గంటలకు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు
- మధ్యాహ్నం 12:45 గంటలకు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన, అనంతరం మొగుళ్ళపల్లి మండలానికి 108 అంబులెన్స్ ను ప్రారంభిస్తారని, అనంతరం అక్కడే డాక్టర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు
- మధ్యాహ్నం 1:30 గంటలకు రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 వ ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు
- మధ్యాహ్నం 1:45 గంటలకు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్)లో పాల్గొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ కు వెళ్తారన్నారు

కార్యక్రమాలకు కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు, ప్రజలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే కోరారు.

పకడ్బందీగా గ్రూప్-2

- పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 15, 16న జరిగే టీజీపీఎస్సీ గ్రూప్– 2 పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 యాక్ట్ – 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద 15 ఉదయం 6 గంటల నుంచి 16వ తేదీ సాయంత్రం 7 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసి వేయాలని సూచించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

'డబుల్' బాధితులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర సంఘీభావం

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను గత బి ఆర్ ఎస్ పార్టీ అర్హులకు కేటాయించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలని వెంటనే లబ్దిదారులకు అందచేయాలని గత 20 రోజులుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వద్ద లబ్దిదారులు నిరసన కార్యక్రమం చేస్తున్నారు వారికీ మద్దతుగా శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు బి ఆర్ ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు కటకం జనార్ధన్ ,వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

చేయూత పథకం అమలు ఎప్పుడు..?

ఆశగా ఎదురు చూస్తున్న పింఛన్ దారులు

అక్షర దర్బార్, శాయంపేట : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు ఇచ్చే పెన్షన్ ను రెండువేల నుంచి 4000 వేల వరకు పెంచి దానికి చేయూత పథకం కింద అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న కూడా ఇంతవరకు చేయూత పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లను పెంచుతామని చెప్పిన ఇప్పటివరకు ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో పింఛన్దారులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉన్న హయాంలో వృద్ధులకు ఇచ్చే పెన్షన్ 200 ఉండేది. దానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 నుంచి 2000 వరకు పెంచి ఆసర పథకం కింద పించన్దారులకు అందజేశారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే వృద్దులకించే పెన్షన్ 2000 వేల నుంచి 4000 వేల వరకు పెంచి అందజేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆసరా పెన్షన్ను చేయూత పథకంగా మార్చి గల్లి గల్లి లో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వృద్ధులకించే పెన్షన్ను రెండువేల నుంచి 4,000 వరకు పెంచి అందించాలని పింఛన్దారులు అంటున్నారు.

బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న దొంతి ఆవియుక్త్ రెడ్డి

అక్షర దర్బార్ #హైదరాబాదులోని ప్రముఖ దేవాలయంలో బల్కంపేట అమ్మవారిని దొంతి ఆవియుక్త్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నాడు. నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి బల్కంపేట అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డి, కూతురు అనన్య రెడ్డి ఆశీర్వదించారు.

నర్సంపేట-అరుణాచలం ప్రత్యేక బస్సు

- ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి
- నర్సంపేట బస్ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట–అరుణాచలం ప్రత్యేక బస్సులను ప్రయాణికులు సద్విని యోగం చేసుకోవాలని నర్సంపేట బస్ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ కోరారు శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు తేదీ డిసెంబర్ 20న శుక్రవారం సాయంత్రం నర్సంపేట నుండి డిసెంబర్ 23 సోమవారం వరకు 4 రోజులు అరుణాచలం గిరి ప్రదక్షిణకు 36సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సును ప్రారంభించనున్నట్లు తెలిపారు. నర్సంపేట నుండి బీచుపల్లి హనుమాన్ టెంపుల్ ,జోగులాంబ అమ్మవారి టెంపుల్, కాణిపాకం వినాయక టెంపుల్ , వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరి ప్రదక్షిణ దర్శనాల అనంతరం తిరుగు ప్రయాణం కలదు. కావున ఇట్టి సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కొరకు 9959226052, 891931329, 9989038476 లలో. సంప్రదించాలని అమే తెలిపారు

శుక్రవారం
13.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఇంటి పెరట్లో గంజాయి సాగు

- యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీలు
- నిందితుడిపై కేసు ..

అక్షరదర్బార్, హన్మకొండ: సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఓ వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కలు సాగు చేపట్టగా పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే సుబేదారి పోలీసుల కథనం ప్రకారం.. శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72) వ్యవసాయ కూలీగా పని చేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. దీని కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్దమయ్యాడు. యాంటీ డ్రగ్స్ కంట్రోల్

నిందితుడిని పట్టుకున్న పోలీసులు

టీంకు సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివ, యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేపట్టి ఇంటి పెరట్లో గంజాయి మొక్కలను గుర్తించింది. సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుబేదారి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. తనిఖీల్లో ఆర్ ఎస్ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ

అక్షర దర్బార్, నర్సింహులపేట: నర్సంపేట పట్టణ సమీపంలోని మాదన్నపేట చెరువులో అదుపుతప్పి కారు పడిన ఘటనలో మృతి చెందిన నర్సింహులపేటకు చెందిన మిరియాల విష్ణు కుటుంబ సభ్యులను శుక్రవారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. మృతుడి తండ్రి మిరియాల వెంకన్నని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాతు దేవేందర్, నరసింహులపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, కర్ల నాగన్న, బండి రమేష్, నరసింహారెడ్డి, అలవాల నవీన్, భారీ లింగన్న, మూడవ వెంకన్న, కొత్త రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నాగుర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన కొడెపాక మధు తండ్రి కొడెపాక రాజయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఆయనతోపాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు నాగుర్ల సంతోష్ కే.సమ్మయ్య, రాజయ్య, భాస్కర్, జన్ను స్వామి, సూరయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

అక్షర దర్బార్, పరకాల : పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం హనుమకొండ జిల్లా రెండవ, మహాసభలు డిసెంబర్ 14, 15వ, తేదీలలో హసన్ పర్తిలో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. తిరుపతి పిలుపునిచ్చారు. పరకాల అమర దామంలో సిపిఎం మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జిల్లాలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు పేదలు మహిళలు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం కోసం ఈ మహాసభలు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, ఓర్సు చిరంజీవి, మాటూరు సతీష్, బి.నిఖిల్ లు పాల్గొన్నారు.

ఏబీవీపీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : అఖిల భారత విద్యార్థి పరిషత్ 43వ వార్షిక రాష్ట్ర మహాసభల పోస్టర్ను మహాదేవపూర్ ఏబీవీపీ నాయకులుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా ఏబీవీపీ విద్యార్థుల కోసం విద్యారంగ సమస్యలపై పోరాడుతుందని అలాగే విద్యార్థులలో దేశభక్తిని నింపుతూ జాతీయవాదులుగా తయారు చేస్తుందని అన్నారు సిద్దిపేటలో జరిగే రాష్ట్ర మహాసభల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులుసంజయ్, సాయి కిరణ్, ప్రకాష్, వరుణ్, విష్ణు తో పాటు పలువురు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

మానవత్వం చాటుకున్న మహేష్

అక్షరదర్బార్, వరంగల్: అంధులకు ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ కోరారు. ఏనుమాముల మార్కెట్ వద్ద గురువారం రాత్రి పాటలు పాడుతూ భిక్షాటన చేస్తున్న ఓ అంధుడికి అడుప మహేష్ రూ.వెయ్యి ఆర్థిక సాయం అందించాడు. అంధుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని మహేష్ హామీ ఇచ్చారు.

గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, ఖానాపురం : మండలంలోని అశోకనగర్ గ్రామానికి చెందిన అనిల్-రవళి ల వివాహ వేడుకలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శుక్రవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, జిల్లా యువ మోర్చ కార్యదర్శి ఎర్ర రాజు, ఖానపురం మండల నాయకులు రాధారపు అశోక్, ఈసం లక్ష్మీనారాయణ, చెన్నరావుపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జి కీసరి సాంబరాజు, బోయిన రాకేష్, దయ్యాల ప్రవీణ్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న రాణాప్రతాప్ రెడ్డి

'కురవి' ఆలయ పాలక మండలి ప్రమాణం

- వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ గా కొర్ను రవీందర్ రెడ్డి బాధ్యతలు..

అక్షరదర్బార్, మహబూబాబాద్: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కురవిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ నూతన చైర్మన్‌గా నేరడ గ్రామానికి చెందిన కొర్ను రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా జరిగింది. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్ సమత నేతృత్వంలో సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్‌గా రవీందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం దేవస్థానం సన్నిధిలో గల కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ వేదఆశీర్వాదాలతో కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొర్ను రవీందర్ రెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, చందు నాగన్న, నజీర్, ఇరుగు వెంకన్న, ఉపేందర్, కొర్ను కృష్ణారెడ్డి, నూకల మల్లయ్య, దిలీప్, జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, బండి శ్రీను, గుండ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి తదితరులు ఘనంగా సత్కరించారు.



బాధ్యతలు చేపడుతున్న కొర్ను రవీందర్ రెడ్డి

పుష్పరాజ్ కు జైలు.. బెయిలు

- అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్..
- నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ రద్దు
- సంధ్య థియేటర్ ఘటనలో భారీ ఊరట
- చెంచల్‌గూడ జైలు నుంచి రిలీజ్..

అక్షరదర్బార్, హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో అరెస్టైన నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. అంతకు ముందు పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలి◌ంచారు. మరోవైపు అల్లు అర్జున్‌పై నమోదైన కేసును కొట్టేయాలంటూ ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ

పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం అల్లు అర్జున్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ తక్షణమే బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఇప్పటికే చంచల్‌గూడ జైలుకు తరలించిన అల్లు అర్జున్‌ను మరికాసేపట్లో విడుదల చేసే అవకాశం ఉంది.

ఉత్కంఠ మధ్య..

న్యాయమూర్తి ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని అల్లు అర్జున్ తరపున న్యాయవాది కోరగా.. కేసుపై సోమవారం విచారణ జరపాలని, అత్యవసర విచారణ అవసరం లేదని ప్రభుత్వ తరపు న్యాయవాది వాదించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తే తక్షణమే బెయిల్ మంజూరు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది కోరగా.. ప్రభుత్వ తరపు న్యాయవాది బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. బెయిల్, క్వాష్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవద్దని ప్రభుత్వ లాయర్ కోరారు. తన క్లైంట్‌పై పెట్టిన కేసు కొట్టేయాలని 118 (1) బీఎన్ఎస్ అల్లు అర్జున్‌కు వర్తించదని ఆయన తరపు లాయర్ నిరంజన్ రెడ్డి వాదించారు. అల్లు అర్జున్‌కు బెయిల్ ఇస్తే మీ అభ్యంతరం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా ఈఘటనకు పాల్పడలేదని, తన క్లైంట్‌కు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని నిరంజన్ రెడ్డి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించారు.

గొర్రెల చోరీకి పాల్పడిన నిందితుల అరెస్టు

అక్షర దర్బార్, పరకాల : గుర్తు తెలియని నిందితులు కారులో గొర్రెలను తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న ఘటన దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ మేరకు శుక్రవారం పరకాల ఏసీపీ సతీష్ బాబు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 9న దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో రాత్రి సమయంలో కారులో వచ్చిన నిందితులు గోర్లు, మేకలను చోరీకి పాల్పడగా గ్రామానికి చెందిన జంగిలి రవి గమనించి కేకలు వేయడంతో నిందితుల్లో ఒకడైన కొత్తకొండ వికాస్ రవి తలపై బండ రాయితో దాడి చేయగా, మరో ముగ్గురు నిందితులు బొమ్మ తిరుపతి, అనమళ్ల భరత్, వంగూరి మధు కారు, సెల్ ఫోన్లను అక్కడి వదిలేసి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. కొత్తకొండ వికాస్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై ఇప్పటి వరకు వివిధ పోలీస్ స్టేషన్లలో 10 కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. వీరు ఇప్పటి వరకు 63 గొర్రెలను చోరీ చేసినట్లు తెలిపారు. నిందితుల నుండి రూ.3 లక్షలు నగదు, నాలుగు సెల్ ఫోన్లు, కారును సీజ్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న దామెర ఎస్సై కొంక అశోక్, పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, ఎస్సై కొంక అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ సతీష్ బాబు

గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లు పట్టివేత..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లను అమ్ముతున్నాడన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాజు పరకాల పట్టణంలోని షాపులో తనిఖీలు చేయగా పులిరేలా సత్యనారాయణ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు క్రయవిక్రయాలు చేస్తున్నట్లు నిర్ధారించి అతని వద్దనుండి 80,160 రూపాయల విలువ గల వాటిని స్వాధీనపరచుకొని తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో పరకాల ఎస్ఐ శివకృష్ణ, టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు.

శాయంపేటలో..

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట గ్రామంలో రూ. 20వేల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా శ్రీసాయి కిరాణంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు షాపులో తనిఖీ చేయగా రూ.20వేల విలువగల నిషేధిత గుట్కా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని బాసాని వెంకటేశ్వర్లును అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించినట్లు శాయంపేట ఎస్సై తెలిపారు.

అభివృద్ధికి కృషిచేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- వరంగల్ కలెక్టరేట్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష

అక్షరదర్బార్, వరంగల్: పరకాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల సహకారం అవసరమని, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుతూ, మహిళా సాధికారతకు కృషిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం పరకాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పీ ప్రావీణ్యతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే రెండు జిల్లాల అధికారుల కృషి ఎంతో అవసరమని అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని రేవూరి రెండు జిల్లాల కలెక్టర్లను కోరారు. మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు, ప్రభుత్వ భూములను గుర్తించేందుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వరంగల్, హనుమకొండ డీఆర్డీఏ ఓపీడీలు కౌసల్యాదేవి, శ్రీనివాస్, రాజు, శ్రీనివాసులు, రెండు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

- 50 మంది స్టూడెంట్స్ కి సర్టిఫికెట్లను చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణలు గౌడ్

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణను పూర్తి చేసుకున్న 50 మంది స్టూడెంట్స్ కి సర్టిఫికెట్లను చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణలు గౌడ్ లు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని పాలకవర్గం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న స్టూడెంట్స్ కు డ్రా ద్వారా ముగ్గురికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుట్టు శిక్షణ ద్వారా ఎంతో మందికి శిక్షణను అందించి వారి ఉపాధి కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళలు ఎవరైనా కొట్టు శిక్షణ పొందాలనుకునేవారు రెడ్ క్రాస్ లో సంప్రదించి శిక్షణ పొందవచ్చునని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రెడ్ క్రాస్ పక్షాన సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గం కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు జయశ్రీ, పుల్లూరి వేణుగోపాల్, టైలరింగ్ టీచర్ కంకణాల విజయ, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న విజయచందర్ రెడ్డి